సబ్సిడీపై చేప పిల్లల పంపిణీ

విశాలాంధ్ర - టెక్కలి: ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా టెక్కలి శ్రీ చంద్రశేఖర స్వదేశీ మత్స్యకార సహకార సంఘానికి 40 శాతం సబ్సిడీతో చేప పిల్లలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని మదన గోపాలసాగరం, వేములవాడ చెరువులకు చేప పిల్లల పంపిణీ మండల తాసిల్దార్ దిలీప్ చక్రవర్తి, మండల ఈవోపిఆర్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మత్స్యకారుల ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ధనరాజ్ పాత్ర, స్థానిక సచివాలయ సిబ్బంది, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

మోడీకి స్వాగతం పలికిన ఎమ్మెల్యే మామిడి

విశాలాంధ్ర - కొత్తూరు: ప్రధాని నరేంద్ర మోడీకి విమానాశ్రయంలో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఘన స్వాగతం దఎపలికారు. అధికార పర్యటనకు విచ్చేసిన దేశ ప్రధాన మంత్రికి విమానాశ్రయంలో స్వాగతం పలికే అవకాశం రావాలంటే చాలా ప్రాధాన్యత గల వారై ఉండాలి. అలాంటి జాబితాలో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఉన్నారు.

సంకల్పంతో విజయం

విశాలాంధ్ర - పలాస: విద్యార్థులు బలమైన సంకల్పంతో శ్రమిస్తే ఉత్తమ ఫలితాలు సాధించగలరని, ఇందుకు సమయ పాలన కూడా అవసరమని జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి (డివిఈవో) ఎస్.తవిటినాయుడు అన్నారు. గురువారం పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సంకల్ప్ కార్యక్రమంలో గ్రేడులుగా విభజించిన తీరును ఆయన పరిశీలించారు. అనంతరం అధ్యాపకులతో మాట్లాడుతూ ప్రణాళిక బద్ధమైన బోధనతో సి,బి గ్రేడుల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈయనతో పాటు ప్రిన్సిపాల్ కుప్పిలి నర్సింహమూర్తి, ఎజిఎంసి బాడ వెంకటమోహన్, గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకుడు పి.చిరంజీవులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సందడిగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - రణస్థలం: స్థానిక రణస్థలం కొండములగాం ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా స్థానిక ఎంఈవో-2 లావణ్య హాజరయ్యారు. ప్రిన్సిపాల్ పొట్నూరు శ్రీధర్ ఆధ్వర్యంలో తెలుగు విభాగం పి.కృష్ణ, టి.ప్రసాద్, పి.లక్ష్మణరావు వారం రోజులు ముందుగా సంక్రాంతి సందడి ముస్తాబు ఓ ప్రణాళిక ప్రకారం చేశారు. గురువారం ముందుగా జ్యోతి ప్రజ్వలన తర్వాత రంగవల్లులు, పొంగలి తయారు బొమ్మలకొలువు ఏర్పాటు చేశారు. భోగి మంట చుట్టూ సాంప్రదాయ దుస్తులతో పాటలు అలాగే గాలిపటములు ఎగురవేత నిర్వహించారు. పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. చివరిగా ఉట్టి కొట్టే కార్యక్రమంతో సంక్రాంతి సందడి ముగిసింది.

మహర్షి విద్యానికేతన్‌లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - సోంపేట: సోంపేట పట్టణంలో గల మహర్షి విద్యానికేతన్‌లో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా చేపడుతూ గురువారంతో ముగిసాయి. సంక్రాంతి సంస్కృతి సంప్రదాయాలను నేర్పిస్తూ విద్యార్థుల్లో మంచి అవగాహన కల్పిస్తూ సంక్రాంతి వాతావరణంలో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొల్పారు. ఎల్‌కెజి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులు వివిధ వేషధారణలతో చూపరులను ఎంతగానో అలరించారు. అనంతరం భోగి పళ్లతో బాలబాలికలను పాఠశాల యాజమాన్యం ఆశీర్వదించారు. పాఠశాల ప్రాంగణంలో భోగిపూజ నిర్వహించి సంక్రాంతి నృత్యాలతో సందడి చేశారు. కొర్లాం వి హెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ సౌజన్యతో పాటు యాజమాన్య ప్రతినిధులు జివిఎస్ఎస్ ప్రసాద్, శకుంతల, ఏపీ మురళి, వెదుళ్ల తిరుపతి, హెచ్ఎం తరణిప్రసాద్ పండా, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై కూటమి మౌనమేల..!

- ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి

విశాలాంధ్ర - ఆమదాలవలస: రోజు రోజుకు ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులను బోధనేతర పనుల్లో నిమగ్నం అయ్యేలా ఉన్నతాధికారుల ఆదేశాలు ఉంటున్నాయని ఒకపక్క బోధనేతర పనులు మరో పక్క ఇన్ సర్వీస్ ట్రైనింగ్‌లు వెరసి ఉపాధ్యాయులు తరగతి గదికి దూరమవుతున్నారని దీనివల్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యా ప్రగతి కుంటుపడుతోందని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి ఆవేదన చెందారు. ఆయన గురువారం ఆమదాలవలస మండలం విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రాంతీయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి గురుగుబెల్లి రమణ మాట్లాడుతూ ఉద్యోగులు ఓట్లతో ఉద్యోగుల ఆకాంక్షల మేరకు ఏర్పడిన ప్రభుత్వం పాఠశాలలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఏ ఒక్క సమస్య పట్ల కూడా నోరు మెదపడం లేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్నా ఇంత వరకూ ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయలేదని అన్నారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావలసిన వేల కోట్ల బకాయిలపై నోరు మెదపడం లేదని పెండింగ్ డీఏలు ఊసే లేదని 11వ వేతన సవరణ ముగిసి 17 నెలలు గడుస్తున్నా

12 పిఆర్సి చైర్మన్ నియామకమే లేదని, ఐఆర్ ప్రస్తావనే లేదని ఆవేదన చెందారు. ప్రతి శుక్రవారం అధికారులతో మొక్కుబడి సమావేశాలు తప్ప ఇంత వరకూ కూటమి ప్రభుత్వం ఉద్యోగుల పక్షాన ఒక్క సానుకూల ప్రకటన చేయలేదని ఇప్పటికైనా ప్రభుత్వం మౌనం వీడి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, అనవసర బోధనేతర పనుల ఒత్తిడి తగ్గించాలని పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆమదాలవలస రూరల్, అర్బన్, బూర్జ సరుబుజ్జిలి, లక్ష్మీ నర్సు పేట మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెవెన్యూ అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం: రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. "అర్జీల పరిష్కారం ఆలస్యం అవుతున్నట్లు స్పష్టంగా కనిఎస్తోందని, ఇది తక్షణం ఆపాలని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, "గ్రీవెన్స్ నోడల్ ఆఫీసర్, రెవెన్యూ నోడల్ ఆఫీసర్, కంప్యూటర్ ఆపరేటర్లు సమన్వయంతో పని చేసి, రైతుల సమస్యలను తొందరగా పరిష్కరిం చాలన్నారు. వీఆర్వోలు తమ బాధ్యతలను సకాలంలో పూర్తి చేయాలి" అని స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలకు రసీదులు ఇవ్వాలని, అర్జీలను ఆన్‌లైన్ చేయాలని, అర్జీదారుల ఫోన్ నెంబర్లను సరిగ్గా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి, అర్జీదారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కారం గురించి తెలుసుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎం. అప్పారావు, బి.పద్మావతి, లావణ్య, ఆయా మండలాల తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు హాజరయ్యారు.

దండుగోపాలపురం హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలుగు సాంప్రదాయ దుస్తులు ధరించి, పాఠశాల ఆవరణ అంతా మామిడి తోరణాలతో, రంగురంగుల రంగవల్లికలతో తీర్చిదిద్దారు. విద్యార్థులు వేసిన హరిదాసు, జంగమయ్య, సోదమ్మ వేషాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చెరకు గడలతో, క్రొత్త మట్టి కుండలో పాలు పొంగించడం, గొబ్బెమ్మలు, భోగి మంటలతో కోలాహలంగా పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. విద్యార్థినిలు సంక్రాంతి, గొబ్బెమ్మ పాటలకు నృత్యప్రదర్శనలు చేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె.చైతన్య మాట్లాడుతూ మన తెలుగు ఆచార సాంప్రదాయలను తెలియజెప్పే ఇటువంటి పండుగలను జరపటం ద్వారా విద్యార్థులకు పండగల ప్రాముఖ్యతను తెలియ చెప్పాలనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, నాగేశ్వరరావు, లక్ష్మి, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, శ్రీనివాసరావు, దయాసాగర్ పాల్గొన్నారు.

నిర్మాణాత్మక ధోరణితో విధులు నిర్వహించండి

- డ్వామా పిడి సుధాకర్‌రావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్: క్షేత్ర స్థాయిలో ఉపాధి హామీ పథకం సిబ్బంది నిర్మాణాత్మక ధోరణితో విధులు నిర్వహించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి.సుధాకర్‌రావు సిబ్బందికి సూచించారు. గురువారం రూరల్ మండలం రాగోలు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న సిమెంట్ రహదారి పనులతో పాటు గోకులం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పల్లె పండుగ రహదారి పనులను శత శాతం నెలాఖరు లోపు పూర్తయ్యే విధంగా మండల స్థాయి సిబ్బంది ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. గోకులాలు ఎప్పటికీ పూర్తయ్యాయని వాటి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీడీ వెంట జేఈ పి.బాల ముకుంద బాబు, టిఏ నాగమణి, ఇతర ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలకు అనుగుణంగా ఉపాధి పనులు చేయాలి

విశాలాంధ్ర - నరసన్నపేట: ఉపాధి హామీ పనులను నిబంధనలకు అనుగుణంగా చేయాలని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ ఏపీడీ లోకేష్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో పోలాకి, నరసన్నపేట మండలాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉపాధి హామీ పనులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపిడి, లోకేష్ మాట్లాడుతూ గతంలో ప్రతిపాదనలు తయారు చేసి, నిధులు మంజూరైన పనులను మాత్రమే కూలీలతో చేయించాలని తెలిపారు. అలాగే 50మంది కూలీలకు ఒక మేట్ నియమించటం వలన చేసిన పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఓ యుగంధర్, ఈ.సి అప్పలరాజు, టెక్నికల్ అసిస్టెంట్లు బాలసుబ్రహ్మణ్యం, త్రినాద్, మధు బాబు, నాగభూషణం, ఫీల్డ్ అసిస్టెంట్లు, కళ్యాణ్ కుమార్, మోహన్, అసిరినాయుడు, జయరాం తదితరులు పాల్గొన్నారు.

కొలతల మేరకు పనులు చేయించండి: ఏపీడీ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల: పని ప్రదేశాల్లో వేతనదారులతో కొలతల మేరకు పనులు చేయించాలని, తద్వారా వేతనదారులకు గరిష్ఠ వేతనం వస్తుందని ఏపీడీ కె.లోకేష్ అన్నారు. గురువారం ఆమదాలవలస, ఎచ్చెర్ల మండలాల ఉపాధి హామీ పథకం సిబ్బంది శిక్షణా తరగతుల్లో ఏపీడీ మాట్లాడారు. క్షేత్రస్థాయిలో వ్యక్తిగత పనులకు ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. క్షేత్ర సహాయకులు, మేట్లు సాంకేతిక అంశాల పట్ల అవగాహన ఏర్పరచుకొని సమన్వయంతో వేతనదారులతో పనులు చేయించాలని ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ పనులు చేపట్టడం ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, రైతాంగానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం జిల్లా రిసోర్స్ పర్సన్లు గౌరి నాయుడు, సందీప్, నారాయణమ్మ, నరేష్, ప్రభాకర్ రావు, సిబ్బందికి వివిధ రకాల పనులు చేపట్టే విధానం, సాంకేతిక అంశాలపై అవగాహనతోపాటు క్షేత్రస్థాయిలో కొలతలు వేసి పనులు చేయించడం వంటి అంశాలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల, ఆమదాలవలస ఏపీవోలు శోభాదేవి, అప్పలనరసమ్మ, ఏఈసి రాము, టీఏలు సురేష్, సుధాకర్, రమణ, ఇతర సిబ్బంది, రెండు మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఏఈగా దాసరి

విశాలాంధ్ర - టెక్కలి: మండల కేంద్రంలో స్థానిక విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజినీరుగా దాసరి మురళీమోహన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. శ్రీకాకుళం విజిలెన్స్ వింగ్ డిఈగా ఉన్న ఈయన టెక్కలి విద్యుత్ శాఖ ఏఈగా నియమితులయ్యారు. ఈ మేరకు టెక్కలి ఏఈగా విధులు నిర్వహించిన టి.ఈశ్వరరావు ట్రాన్స్ కో విజిలెన్స్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలలు సెలవులు పాటించాల్సిందే

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన విధంగా అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఈ నెల 10 నుండి 19 వరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలతో పాటు శ్రీకాకుళం జిల్లాలో సంక్రాంతి సెలవులు పక్కాగా అమలు చేయాల్సిందేనని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ గొండు సీతారాం అన్నారు. తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో ఇప్పటికే వీటిపై జిల్లాల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ఈ సెలవుల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల పేరిట కొన్ని యాజమాన్యాలు ఇప్పటికే ఒత్తిడి తెస్తున్నట్లు ఆధారాలతో పాటు తమ కమిషన్‌కు ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. ఏ యాజమాన్యానికి ఎటువంటి మినహాయింపులు లేవని అన్నారు. ఇటువంటి పాఠశాలలపై ఆయా జిల్లా విద్యాశాఖాధి కారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆధారాలతో ఫిర్యాదులు అందితే చట్ట ప్రకార చర్యలకు వివిధ సిఫారసులు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ఫిర్యాదులు (ఏపీఎస్సీపీసీఆర్2018 ఎట్‌జీమెయిల్ డాట్‌కాం) మెయిల్‌కి పంపితే ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖాధికారులను అప్రమత్తం చేయనున్నట్టు సీతారాం తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు సంక్రాంతి కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - కవిటి: గ్రీన్ అంబాసిడర్లు ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి జరుపుకోవాలని ఉద్దేశంతో సంక్రాంతి కిట్లు అందజేసినట్లు సర్పంచ్ పూడి లక్ష్మణరావు తెలిపారు. ఈ మేరకు గురువారం కవిటి పంచాయతీ కార్యాలయం వద్ద రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా కవిటి మేజర్ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు చేతుల మీదుగా నూతన వస్త్రాలు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ. వీరభద్రస్వామి, జూనియర్ అసిస్టెంట్ రవికిరణ్, నూకరాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

లగేజీ వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - జలుమూరు/పాతపట్నం: పాతపట్నం మండలం కొరసవాడ శివారు శ్మశాన వాటిక ప్రాంతంలో గురువారం మధ్యాహ్నం బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని ఎదురుగా వస్తున్న టాటా మ్యాజిక్ వ్యాన్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పాతపట్నం మండలం చాకిపల్లి గ్రామానికి చెందిన మారేడ్ల కృష్ణారావు (53) ఇంటి వద్ద నుండి పాతపట్నం వస్తుండగా పాతపట్నం నుండి నరసన్నపేట వైపు వెళ్తున్న టాటా మ్యాజిక్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. టాటా మ్యాజిక్ డ్రైవర్ పి.రంజాన్ అజాగ్రత్తగా వాహనం నడిపించినందునే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఆయనను అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నామని మరణించిన కృష్ణారావును పోస్టుమార్టం నిమిత్తం పాతపట్నం వైద్యశాలకు తరలించినట్లు పాతపట్నం ఇన్చార్జి ఎస్ఐ రమేష్ తెలిపారు.

అభివృద్ధే ధ్యేయంగా కూటమి పాలన

విశాలాంధ్ర - హిరమండలం: అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీపీ తూలుగు మేనక, మండల ప్రత్యేక సలహాదారులు టి.తిరుపతి రావు మాస్టర్, జడ్పీటీసీ పొగిరి బుచ్చి బాబులు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో 10వ మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీఓ ఆర్.కాళీ ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో ఎంపీపీ మేనక అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జడ్పీటీసీ బుచ్చి బాబు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు ఎక్కువగా అక్రమార్కుల చేతుల్లో ఉన్నాయని ఆ స్థలాలు వెలికి తీయాలని తహశీల్దార్ ఎన్.హనుమంత్‌రావును కోరారు. రెవెన్యూకి సంబంధించి భూ సమస్యలను సచివాలయల్లో చలానాలు కట్టుకొని పరిష్కారం చేసుకోవాలని తహశీల్దార్ హనుమంత్‌రావు తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా సర్పంచ్‌లకు గ్రామసభలు ద్వారా సీసీ రోడ్లు, డ్రైనేజి పనులు మంజూరు చేయడం జరుగుతుందని మండల ప్రత్యేక సలహాదారులు తిరుపతిరావు తెలిపారు. హిరమండలం 2 ఎంపీటీసీ ఖాళీగా ఉందని త్వరలో ఎన్నిక జరిగేందుకు ప్రతిపాదనలు పంపినట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వి.సావిత్రి, ఈఓపీఆర్డీ దుంపల గోవిందరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తట్ల శంకర్‌రావు, ఎన్.శ్రీదేవి, సిహెచ్ బుడ్డు, ఎ.గురమ్మ, కే.ప్రియాంక, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈఈ సాగర్, వైద్యాధికారి సిహెచ్ సాయి గీత, పశు వైద్యాధికారి ఐ.రాజ్ శేఖర్, హౌసింగ్ ఏఈఈ ఎ.మాధవ్‌రావు, ఎపిఎం సాయి లక్ష్మి, ఎన్ఆర్ ఈజీఎస్ ఏపీఓ ఎ.శ్రీనివాస్‌రావు, ఎంఈఓలు రాంబాబు, గొల్లవాడు తదితరులు పాల్గొన్నారు.

మద్యం అక్రమ విక్రయాలపై ఉక్కుపాదం

విశాలాంధ్ర - సోంపేట: పోలీస్ శాఖ మద్యం అక్రమ విక్రయాలపై ఉక్కుపాదం మోపుతుంది. లైసెన్స్‌డ్ దుకాణాల్లో తప్పా ఇంకా ఎక్కడా విక్రయాలు జరిగినా వారిపై కఠిన చర్యలకు వెనుకాడడం లేదు. సోంపేట ఎస్సై లవరాజు సిబ్బందితో కలిసి పట్టణంలో దాబా కాలనీలో బుధవారం నిర్వహించిన దాడుల్లో ఈశ్వరరావు అనే వ్యక్తి అక్రమంగా విక్రయిస్తున్న మద్యం స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేశారు. అతని నుంచి 180 ఎంఎల్ పరిమాణం గల 20 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. సోంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పాన్‌షాపుల్లో గాని, ప్రైవేట్ స్థలాల్లో గాని మద్యం విక్రయాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై లవరాజు హెచ్చరించారు.

సైనిక లాంఛనాలతో జవాన్ నల్లి అంత్యక్రియలు

విశాలాంధ్ర - పొందూరు: మండల కేంద్రం పొందూరు రామ్మూర్తి నాయుడు వీధికి చెందిన నల్లి వెంకటరమణ ఏపీఎస్పీ హెడ్ కానిస్టేబుల్ రోడ్డు ప్రమాదంలో బుధవారం మృతి చెందిన విషయం తెలిసిందే. విధులు ముగించుకుని నివాస మున్న విజయనగరానికి బైక్‌తో వస్తుండగా బండి వెనక నుండి వచ్చిన ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి శవపంచనామా అనంతరం గురువారం సొంత గ్రామమైన పొందూరులో అమర వీర జవాన్ మృతదేహానికి సంబంధిత పోలీస్ అసోసియేట్ ఆర్ఐ సమర్పణరావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ మిత్తి రెడ్డి అప్పలనాయుడులతో కూడిన పోలీస్ బృంద లాంచనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. మృతుడి స్నేహితులు, శ్రేయోభిలాషులు, బంధువులు తో పాటు అసోసియేట్ సభ్యులు, మాజీ సైనికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

వాయు సేనలో అగ్నివీర్ పోస్టులకు నోటిఫికేషన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం: భారత వాయుసేన 12 ఎయిర్ మెన్ సెలక్షన్ సెంటర్, సికింద్రాబాద్ ద్వారా క్లరికల్, టెక్నికల్ క్యాడర్‌లలో అగ్నివీర్ వాయు పోస్టులకు నోటిఫికేషన్‌ను విడుదల చేసిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కొత్తలంక సుధ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ లేదా డిప్లొమా (పాలిటెక్నిక్) పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని జనవరి 27, 2025 వరకు ఆన్‌లైన్ అప్లికేషన్ లింక్: (హెచ్‌టీటీపీఎస్: అగ్నిపత్‌వాయు. సీడీఏసీ.ఇన్) ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. భారత వాయుసేనలో చేరడం ద్వారా దేశసేవ చేసే అవకాశం, వాయుసేనలో వివిధ రంగాల్లో కెరీర్‌ను నిర్మించుకునే అవకాశం ఉంటుందని ఆమె చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - మందస: మండలం బాలిగాం సర్వీసు రోడ్డులో బుధవారం సాయంత్రం కంచిలికి చెందిన బి.ధనుంజయ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా అదుపు తప్పి బోల్తా పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న 1033 నేషనల్ హైవే అంబులెన్సు సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రున్ని హరిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ప్రారంభానికి నోచుకోని 'ఆరోగ్య కేంద్రం'

ఏళ్ళు గడుస్తున్నా..పట్టించుకోని వైద్య, ఆరోగ్య శాఖ

'పరాయి పంచన' ఆరోగ్య శాఖాధికారుల విధులు

విశాలాంధ్ర- నరసన్నపేట: వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యానికి పట్టణానికి చెందిన ఆరోగ్య కేంద్రం-3 ప్రారంభానికి నోచుకోలేదు. సంవత్సరాలు గడుస్తున్నా నిరుపయోగంగా ఉన్న ఈ ఆరోగ్య కేంద్రం పట్ల ఒకవైపు ఆరోగ్య శాఖాధికారులు, మరోవైపు ప్రజా ప్రతినిధులు దృష్టి సారించకపోవటంతో ఆరోగ్య కేంద్రం-3 అధికారులు, పరాయి పంచన తమ విధులు నిర్వర్తిస్తున్నారు. వివరాల్లోకి వెళితే గత వైసిపి ప్రభుత్వ హయాంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ప్రక్కన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.17.50 లక్షలతో 2020వ సంవత్సరం నవంబర్ నెలలో ఆరోగ్య కేంద్రం-3 భవన నిర్మాణం పనులను ప్రారంభించారు. అప్పటికి వైసిపి ప్రభుత్వం మంజూరు చేసిన బిల్లులకు తగ్గట్టుగా భవనం నిర్మాణం చేయటంతో ఎక్కడ పని అక్కడే అన్నట్లు భవన నిర్మాణం పూర్తిస్థాయిలో జరగలేదు. ఈ భవనం నిర్మాణం కాకపోవటంతో ఆరోగ్య కేంద్రం-3 సిబ్బంది పట్టణంలో చిత్రివీధి ఆవరణలో ఉన్న శ్రీ సత్యసాయి మందిరం పైభాగాన పరాయి పంచలో రోగులకు ఆరోగ్య అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారు. పట్టణంలో నాలుగు సచివాలయాల పరిధిలో ఉన్న నాలుగు ఆరోగ్య కేంద్రాల్లో మూడు ఆరోగ్య కేంద్రాలు (సత్యవరం, పంచాయితీ కార్యాలయం, దేశవానిపేట) స్వంత భవనాల్లో ఆరోగ్య సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ ఆరోగ్య కేంద్రం-3కి సంబంధించి భవనం నిర్మాణం సగంలో ఆగిపోవటంతో ఆరోగ్య శాఖాధికారులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఈ సమస్యపై దృషి సారించి, పూర్తి స్థాయిలో భవన నిర్మాణం చేసి, ప్రజలకు అందుబాటులోకి ఆరోగ్య కేంద్రాన్ని తీసుకురావాలని రోగులు కోరుతున్నారు.

పాతపట్నం ఎమ్మెల్యే చేతుల మీదగా గోశాల ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-జలుమూరు/పాతపట్నం: వైకంట ఏకాదశి పర్వదిన సందర్భంగా శుక్రవారం ఉదయం ఏడు గంటలకు నియోజకవర్గం కేంద్రం పాతపట్నం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే ప్రత్యేక ఏకాదశి పూజలో స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొంటారని కార్యాలయ సిబ్బంది తెలిపారు. అనంతరం 10 గంటలకు పాతపట్నం కేంద్రంలో గోశాలను ప్రారంభిస్తారని తదుపరి కిరణ్మయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే సంక్రాంతి సంబరాలు వేడుకల్లో పాల్గొంటారని ఎమ్మెల్యే మామిడి కార్యాలయం తెలిపారు.

ఎఐసిసిటియు 11వ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పలాస: దేశ రాజధాని ఢిల్లీలో ఫిబ్రవరి 24,25,26 వరకు జరుగు ఎఐసిసిటియు తన 11వ అఖిల భారత జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కార్మిక సంఘ నాయకులు, లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు,కార్యదర్శి కామ్రేడ్ దున్న శ్రీనివాస్, అధ్యక్షుడు పోతనపల్లి కామేశ్వరరావులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం బొడ్డుపాడు గ్రామంలో కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా కార్మిక నాయకులు పిన్నింటి నాగేశ్వరరావు,కె.లోకనాదం , జగదీష్, అప్పయ్య, రామక్రిష్ణ, యుగంధర్, రాములు మాట్లాడుతూ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ప్రజలు ప్రజాస్వామిక వాదులు,అన్ని విధాలుగా సహకారం అందించాలిని పిలుపు నిచ్చారు. అలాగే భారత ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలు అనుసరిచి కార్మికవర్గంపై దాడిని ప్రారంభించిందని ఈ సవాళ్ళను ఎదుర్కోనేందుకు ఏఐసీసీటు యు తన యాత్రను ప్రారంభించిందని తెలిపారు. భారత ప్రభుత్వ చట్టాలు చేసి కార్మిక వర్గంపై చేస్తున్న దాడిని ఎదుర్కోనేందుకు కేవలం తమ జీతాలు తగ్గిపోయి, బోనస్లు లేకుండా ఎటువంటి సదుపాయాలు కార్మికవర్గాలకు చేసిందని హెద్దేవచేసారు., అందోళనలు చెందే కార్మికులు ఈ పరిస్థితులకు కారణమైన విధానాలను చట్టాలు చేస్తున్న ప్రభుత్వాలను గుర్తించాలన్నారు. ఆ చట్టాలను తెస్తున్న బాధలనుండి బయట పడాలంటే కార్మికులు రాజకీయంగా చైతన్యవంతం కావాలని,కేవలం తమ ఉద్యోగ పరిధికి, లేక ఫ్యాక్టరీల పరిధికి పరిమితం కాకుండా బయట ఇతర అన్ని సమస్యలు, భూమి, ఆత్మ గౌరవం కుల వివక్షత , ధరలకు వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మికులతో చేతులు కలపాలని పిలుపు నిచ్చారు.ఫ్యాక్టరీ నాలుగు గోడల మధ్యకు పరిమితమైన పోరాటాలు బయట జరుగుతున్న పోరాటాలతో మమేకం కావాలన్నారు. గత 11 సంవత్సరాల మోడీ పాలనలో కార్మికవర్గంపై దోపిడి అణిచివేత తారాస్థాయికి చేరుకున్నదని దేశంలో నేడు కార్మికవర్గం తన జీవనంపై, జీవనప్రమాణలపై, హక్కులపై పెరిగిన ధరలతో, నిరుద్యోగంతో ఎన్నడూలేనంతగా దాడులను ఎదుర్కొంటున్నారన్నారు. దీనికి తోడు కార్మికశక్తిని తగ్గించడం పేరుతో ఉద్యోగాల నుండి తొలగించడం, వేతనాల కోత, వేతనాలు పడిపోవడం, సామాజిక సంరక్షణ గాలికి వదిలిపెట్టడం, మొత్తంగా కాంట్రాక్టీకరణ, దరిద్రం పెరిగిపోవడం, ఆకలి వ్యాపించి అసమానతలు, అంతరాలు పెరిగిపోతున్నాయన్నారు.

పారిశుద్ధ్య కార్మికులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, అందరికి ఆరోగ్యాన్ని పెంచిన కార్మికులు సమాజ మిగతా శ్రేణుల నుండి ఈసడింపులకు గురౌతున్నారని వీరికి ఇవ్వవలసిన జీతభత్యాలు కాంట్రాక్టర్ల దయాదాక్షణాలకు వదిలేయబడ్డా యన్నారు. పట్టణ, గ్రామ పంచాయితీ, స్థానిక సంస్థలన్నిటిలో కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి ఆరోగ్యంలో పనిచేసే వారందరిని పర్మినెంట్ చేయాలని పారిశుద్ధ్య కార్మికులకు గౌరవప్రదమైన పనిపరిస్థితులు కల్పించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు కావలసిన రక్షణచర్యలను చేపట్టాలని పారిశుద్ధ్య కార్మికులకు పక్కా ఇల్లు, త్రాగునీరు, విశ్రమ గదులు, వారు పనిచేసే చోట ఏర్పాటు చేయాలన్నారు. కార్మికుల పిల్లలకు ఉచిత విద్య, వైద్యం, అన్నిరకాల సదుపాయాలకు డిల్లీ నడిబొడ్డున కార్మిక రంగ గొంతు వినిపించడానికి ,మహాసభలు విజయవంతం చేయడానికి పయనమవవ్వాలని పిలుపునిచ్చారు.

నిరుద్యోగులకు ఉపాధి శిక్షణ

విశాలాంధ్ర-మందస: గ్రామీణ ప్రాంతంలో ఉపాధి పట్ల ఆసక్తి గల నిరుద్యోగులకు ఉపాధి శిక్షణలు ఇస్తున్నట్లు ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ షేక్ తెలిపారు. గురువారం బాహడపల్లి సచివాలయం లో వెలుగు ఐసిడిఎ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజరు పైడి కూర్మారావు ఆధ్వర్యంలో జర్జంగి జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సౌజన్యంలో ఏర్పాటు చేసిన యువతకు ఉచిత మొబైల్ రిపేరింగ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 రోజుల పాటు చక్కగా నేర్చుకున్న వారందరికీ సర్టిఫికేట్లును అందించడంతో పాటు స్వయం ఉపాధికి అవసరమైన రుణ సౌకర్యం బ్యాంకుల ద్వారా అందిస్తూ అర్హులందరికి పిఎంఈజిపి పథకం కూడా వర్తింపజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిఎంఆర్ ప్రోగ్రాం మేనేజరు నాగరాజు, ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్స్ రామారావు, నాగేశ్వరరావు, మణికంఠ, ఏపోఎలు శశిరేఖ, మాధవ్, భీమారావులు పాల్గొన్నారు.

శ్రీరామ యువజన సంఘం అద్వరంతో ధనుర్మాస మేలుకొలుపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: పెద్దపాడు గ్రామంలొ శ్రీరామ యువజన సంఘం, పెద్దపాడు భజన బృందం డిసెంబర్ 16వ తేది నుండి ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా ప్రారంభించి ప్రతీ రోజు ఉదయం గ్రామంలో మేలుకొలుపు భజన నిర్వహిస్తున్నారు. ఈ మేలుకొలుపులు కార్యక్రమం జనవరి 13 వరకు చేయనున్నారు. కార్యక్రమంలొ భక్తులు రుధు శ్రీనువాసురావు, నక్క డిల్లేశ్వరరావు, నక్క కోదండ రామన్న, ఈదు సతీష్, దాసు, పోలా రావు, శ్రీరామ యువజన సంఘం సభ్యులు ఉన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకొన్న మాజీ ఎమ్మెల్యే కలమట

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం ఆకులతంపార ఇసుక ర్యాంపులో అక్రమంగా నది గర్భం నుంచి ప్రొక్లైన్ సహాయంతో తీస్తున్న ఇసుక తవ్వకాలను శ్రీకాకుళం తెదేపా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అడ్డు కున్నారు. ఇసుక ర్యాంపు నుంచి స్థానిక తహసీల్దార్ మరియు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వారికీ మాట్లాడి సదరు ప్రొక్లైన్ మరియు లారీలను సీజ్ చేయాలని తెలిపారు. నది గర్భంలో అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

50వేల భోగి పిడకలను ఏర్పాటు చేసిన జెబిటి పాఠశాల

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం అపలింగి జేబిటీ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సంయుక్తంగా ఆవు పేడతో తయారు చేసిన 50వేల భోగి పిడకలను పాఠశాల ఆవరణలో అమర్చారు. పురాతన సాంప్రదాయాలను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయాలని ఆశయంతో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు పాఠశాల వ్యవస్థాపకులు జోగు మహంతి మోహన్ గాంధీ తెలిపారు. ఇక్కడ తయారు చేసిన ఈ పిడకల ఆశయాలపై బుడితి ఆవలింగి చీడిపుడి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. కాలుష్య నివారణకు ఆవు పేడతో తయారు చేసన పిడకలు ఉపయోగకరమని మోహన్ గాంధీ తెలిపారు. ఇటువంటి సాంప్రదాయాలు భావితరాల వారు తెలియజేయవలసిన బాధ్యత ఇప్పటి తరం వారికి ఉందని ఆయన తెలిపారు.

మోడీతో శభాష్ ఎన్ఈఆర్

విశాలాంధ్ర-రణస్థలం: ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదుటి ఈశ్వరరావు(ఎన్ఈఆర్) కోసం సీఎం చంద్రబాబు నాయుడు మోడీ దగ్గర ప్రత్యేకంగా ప్రస్తావించారు. విశాఖ పర్యటన కోసం విచ్చేసిన ప్రధాని నరేంద్ర మోడీ కి ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ గ్రౌండ్స్ సభా వేదిక వద్ద స్వాగతం పలికిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి నరేంద్రమోడీ తో ప్రత్యేకంగా ప్రస్తావించడం తో ప్రధాని ఎమ్మెల్యే ఈశ్వరరావును ని శభాష్ అంటూ భుజం తట్టి అభినందించారు.

ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే గొండు శంకర్

- చిరునవ్వుతో ప్రతిఒక్కరికీ నమస్కారం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ
- ఘనంగా వీడ్కోలు పలికిన శాసనసభ్యులు గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలుఅభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ తన సహచర శాసనసభ్యులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ను ఘనంగా ధన్యవాదాలు తెలిపి వీడ్కోలు పలికారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తానని, సభ విజయవంతమైనందుకు సంతోషంతో ప్రసంగం అనంతరం వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ ను పరిచయం చేసినప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిరునవ్వుతో అభివాదం చేశారు.

గర్భిణీలకు సత్య సాయి భజన బృందం భోజనం ఏర్పాటు

విశాలాంధ్ర-హిరమండలం: ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమం ప్రతీనెల 9వ తేదిన నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా గురువారం 9తేది కావడం తో హిర మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య తనిఖీ లు, పరిక్షలు కోసం విచ్చేసిన గర్భిణీ స్త్రీ లకు సుభలయ గ్రామానికి చెందిన సత్య సాయి భక్తులు బడే కర్రేన్న ఆధ్వర్యంలో 90 మంది కి మధ్యాహ్న భోజనాలను ఏర్పాటు చేశారు. వైద్య పరిక్షలు, రక్త పరీక్షలు, స్కానింగ్ ఉచిత మందులు జేమ్స్ వైద్యులు గర్భిణీ స్త్రీ లకువైద్య సేవ లను అందించారు. పి హెచ్ సి వైద్యులు సి హెచ్ సాయంత్, ఫరూక్ హుస్సేన్ వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు, ఎ ఎన్ ఎం లు వైద్య సేవలు అందించారు. మండల టీడీపీ అధ్యక్షులు యాళ్ల నాగేశ్వరావు పాల్గొని గర్భిణీ స్త్రీ లకు భోజనాలు ఆయన చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భజన మండలి సభ్యులు దేవుదల వెంకట్ రావు, రమణ, శ్రీను, లక్షమన రావు, బడే ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

జీ తెలుగులో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా జీ వినియోగదారులకు సరికొత్త కార్యక్రమాలను సిద్ధమైందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11 వ తేదీ సాయంత్రం 6 గంటలకు విక్టరీ వెంకటేష్ నటించిన సంక్రాంతి సంబరాలకు వస్తున్నాం సినిమాను, 12వ తేదీ సాయంత్రం 5. 30 గంటలకు పాన్ ఇండియా బిగ్గెస్ట్ బ్లాక్బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాను, 13 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు సంక్రాంతి సంబరాలు ఫైర్ వర్సెస్ వైల్డ్ ఫైర్ కార్యక్రమాలను ప్రసారం చేయనున్నామన్నారు. కాకినాడ వేదికగా జరిగిన 'సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం' కార్యక్రమంలో జీ తెలుగు తారలతో పాటు ' విక్టరీ వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, హీరోయిన్లు ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి పాల్గొని అభిమానులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన మోస్ట్ అవైటెడ్ గ్లోబల్ బ్లాక్ బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాని జీ తెలుగు అందిస్తోందన్నారు. ఈ సినిమా చూసే ప్రేక్షకులకు జీ తెలుగు వాచ్ అండ్ విన్ కాంటెస్ట్ని నిర్వహిస్తోందన్నారు. జీ తెలుగు. మీరు చేయాల్సిందల్లా కల్కి సినిమా చూస్తూ టీవీ స్క్రీన్పై వచ్చే క్యూఆర్ కోడ్ని స్కాన్ చేయడం లేదా www.kalkionzeetelugu.zee5.comలో లాగిన్ అయి కల్కి గేమ్ ఆడి అదిరిపోయే బహుమతులు గెలవచ్చన్నారు. సంక్రాంతి సంబరాలకి కొనసాగింపుగా సంక్రాంతి సంబరాలు ఫైర్ వర్సెస్ వైల్డ్ ఫైర్ కార్యక్రమం లో యాంకర్ రవి, వర్షిణి వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు, జీ తెలుగు తారలు అత్తలు, కోడళ్లు పేరున రెండు టీమ్లుగా ఏర్పడి వినోదం పంచేందుకు పోటీపడ్డారన్నారు. సాగిన ఈ కార్యక్రమాలను జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూడాలన్నారు.

'ఆటమ్ ఆన్ వీల్స్' మొబైల్ ఎగ్జిబిషన్‌కి విశేష స్పందన

విశాలాంధ్ర-శ్రీకాకుళం : న్యూక్లియర్ ఎనర్జీ యొక్క ఉపయోగం, సామాజిక ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి మరియు వారిని విద్యావంతులను చేయటానికి, శ్రీకాకుళంలోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల వద్ద బుధవారం 2024న "ఆటమ్ ఆన్ వీల్స్" కింద ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రచారం కింద, ప్రముఖుల సమక్షంలో ప్రత్యేక మొబైల్ ఎగ్జిబిషన్ బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ప్యానెల్లు, ఎస్ఈడీ టీవీ, ఆడియో వీడియో ప్రొజెక్షన్ సిస్టమ్, కరపత్రాలు మొదలైన వాటి ద్వారా 39000 మందికి పైగా వ్యక్తులకు అణుశక్తి యొక్క వివిధ వినియోగాలు గురించి సమాచారం అవగాహన కల్పించారు. ఈ మొబైల్ ఎగ్జిబిషన్ శ్రీకాకుళం జిల్లాలోని 11 కంటే ఎక్కువ మండలాల్లోని 80 గ్రామాలు, పాఠశాలలు, మార్కెట్లు, కమ్యూనిటీ సెంటర్లు, పంచాయతీ భవన్లను సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించింది. ఈ మొబైల్ ఎగ్జిబిషను పాఠశాల విద్యార్థులు, మహిళలు, యువకులు, గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామస్తులు, ఆస్పత్రులు, ఇతర సంస్థల ఉద్యోగులు, ప్రజా చైతన్య యాత్రలో మంచి భాగస్వామ్యం లభించింది. ఈ ప్రత్యేక ప్రజా అవగాహన ప్రచారంలో భాగంగా, అణుశక్తి మరియు భద్రతకు సంబంధించిన శాస్త్రీయ అంశంపై అనేక విద్యా / యానిమేషన్ చిత్రాలను కూడా ప్రదర్శించారు. అణుశక్తికి సంబంధించిన వివిధ విషయాలపై సృజనాత్మక కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న రెండు నెలల్లో ఈ మొబైల్ వాహనం శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలోని మిగిలిన మండలాలను కవర్ చేస్తుందని, అనేక గ్రామాల ప్రజలకు దశలవారీగా అవగాహన కల్పిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

విద్యుదాఘాతంతో చూడి ఆవు మృతి

విశాలాంధ్ర-కవిటి: కవిటి పంట పొలాల్లో బుధవారం సాయింత్రం సమయంలో విద్యుత్తు ఘాతంతో జాలారి పాలెంకు చెందిన పాడి రైతు ఎస్.ప్రసాద్ కు చెందిన ఆవు పొలంలో మేతకు వెళ్లగా అక్కడ విద్యుత్తు వైర్లు తగలడంతో అక్కడిక్కడే మృతి చెందింది. ఆవు మరో నెలలో ఈనుతుందని ఇంతలోనే ఈ ప్రమాదం జరగడంతో తమకు రూ. 60 వేలు వరకు నష్టం వాటిల్లిందని ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు ప్రసాద్ వేడుకుంటున్నాడు.

రహదారి నిర్మాణం పూర్తి... పలు గ్రామాల ప్రజలు ఆనందం

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రం జలుమూరు నుండి వెంకటాపురం మీదుగా సారవకోట మండలం బుడితి గ్రామం వరకు 7.3 కిలోమీటర్లు పొడవు గల రహదారిని రెండు కోట్ల రూపాయలతో తారు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన పల్లె పండుగ అనే కార్యక్రమంలో భాగంగా ఈ రహదారి నిర్మాణం జరిగింది. ఈ రహదారి నిర్మాణం జరగడంతో జలుమూరు, వెంకటాపురం, రామచంద్రపురం, కృష్ణాపురం, జోనంకి, సుబ్రహ్మణ్యపురం, బుడితి అనేక గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత ఐదు సంవత్సరాలు వైయస్సార్ ప్రభుత్వ కాలంలో ఈ రహదారి వెంబడి వెళ్లేందుకు భయం వేసేదని ఆ ప్రాంత ప్రజలు వాపోయారు. కలలో ఊహించని విధంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం నిర్మాణం పూర్తి అవ్వడం ఎంతో ఆనందదాయకమని ఆయా గ్రామ ప్రజలు ఆనంద వ్యక్తపరిచారు. స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి కృషి ఈ రహదారి నిర్మాణానికి కారణమని పలువురన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-పలాస: మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులతో ముగ్గుల పోటీల నిర్వహించి అనంతరం భోగిమంటలు, భోగిపళ్లు, సాంప్రదాయ వస్త్రధారణ, కోలాటం, జానపద నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మన సాంప్రదాయ పండుగలను పాఠశాలల్లో నిర్వహించడం ద్వారా భవిష్యత్తు తరాల వారు వాటిని కొనసాగించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.పి.రమణారావు, ఉపాధ్యాయులు ఈశ్వరరావు, మధుబాబు, రమేష్, కొయ్యల శ్రీనివాసరావు, సుధాకుమారి, పద్మలోచనం, జనార్ధనరావు, పద్మ, చంద్రశేఖర్, శివప్రసాద్, యామిని, మోహర్‌సుధా, కిశోర్, రజనిలు పాల్గొన్నారు.

మందస: మండలంలో కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు వేసుకొని బోగిమంటలు వేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.భీమారావు, ఎం.లక్ష్మణరావు, ఎస్.కిరణ్‌కుమార్, ఎస్.అబ్రహం, పి.రాంబాబు, ఎం.చిత్రసేనులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: స్థానిక ఆమదాలవలస రవీంద్రభారతి పాఠశాలలో

సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి అనగా నూతన క్రాంతి సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అంటారు. అయితే ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారు. సూర్యుడి చుట్టూ భూమి పరిభ్రమించే మార్పు క్రమంలో తన చుట్టూ తాను కూడా తిరు గుతుంది. అందువలన సూర్యుడు ఆరు నెలలు ఉత్తరం వైపు ఆరు నెలలు దక్షిణం వైపు కనిపిస్తాడు. ఇలా ఉత్తరం వైపు కనిపించే క్రమమే ఉత్తరాయణం అంటారు. దక్షిణం వైపు కనిపించే క్రమం దక్షిణాయణ మని రవీంద్రభారతి ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ ఎన్.వెంకటేష్ అన్నారు. ఒక సంవత్సరం కాలము అయితే దేవుళ్ళకు ఒక రోజు. అయితే ఒక రోజులో పగలు అనేది ఉత్త రాయణం. రాత్రి అనేది దక్షిణాయణం ఈ ఉత్తరాయణ మనేది అందుకే మనకు అంత ముఖ్యం. ఈ రోజు కోసమే భీష్ముడు ఎదురుచూసి ఉత్తరాయణ పుణ్య ఘడియలలోనే పరమ పదించారని సీ.జీ.యం జీ.ఆర్. వసంత అన్నారు. ఈ పండుగను పెద్ద పండుగగా ఆంధ్రులు జరుపుకుంటారు. సంక్రాంతిని మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా చేసుకుంటారు. మొదటి రోజు భోగి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ. కొన్ని ప్రాంతాలలో నాలగవ రోజు ముక్కనుమ గా జరుపుకుంటారు. ఈ మూడు రోజులలో మొదటి రోజు భోగిమంట లతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పితృ దేవతల, దేవుళ్ళ పూజల తో, మూడవ రోజు గో పూజలతో మూడురోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ యం టినేష్ అన్నారు. కార్య క్రమములో పాఠశాల డీన్, ఉపాధ్యా యులు, పాఠశాల చిన్నారులు పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహు తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

జలుమూరు: మండలం చల్లవానిపేట జిల్లా పరిషత్ హై స్కూల్లో గురువారం అంబరానికి అంటిన విధంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఉదయం నుండి వివిధ రకాల ఆటలు పోటీలు, పాటల పోటీలు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. సాయంత్రం హై స్కూల్ ప్రాంతంలో భోగి మంటను ఏర్పాటు చేశారు. ప్రత్యేక సంక్రాంతి సెలవులకు ముందు ఈ కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఎంతో ఘనంగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఆనందంగా జరుపుకున్నారు. సంక్రాంతి ముందుగా పాఠశాలలో పిల్లలతో ఇటువంటి సంబరాలు జరుపుకోవడం ఎంతో ఆనందాయంగా ఉందని పలువుర ఉపాధ్యాయులు తెలిపారు.

టెక్కలి: మండలంలో స్థానిక బ్రిలియంట్ స్కూల్లో గురువారం సంక్రాంతి

సంబరాలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి ఆధ్వర్యంలో ఆనాటి ఆచారాలు, సాంప్రదాయాలు, వేడుకలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్కూలులో సంక్రాంతి ముగ్గులు, వివిధ వేషాధారణలను పరిచయం చేశారు. అనంతరం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా సాంప్రదాయ వస్త్రధారణలో సంక్రాంతి సంబరాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ స్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాకిపల్లిలో

హిందువుల పవిత్ర పండగ సంక్రాంతి సందర్భంగా పాఠశాలలో ఆనాటి ఆచారాలు సాంప్రదాయాలు వేడుకల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో భోగిమంటలు, సంక్రాంతి ముగ్గులను, పతంగులను ఎగరవేయడం మరియు హరిదాసు, కుమ్మరి, వడ్రంగి, చాకలి, జంగం, వేషధారణలను పరిచయం చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు ఎం అనురాధ మాట్లాడుతూ ఆనాటి సాంప్రదాయాలు ఆచారాలు గురించి వివరించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా సాంప్రదాయ వస్త్రధారణలో సంక్రాంతి సంబరాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.జగదీశ్వరరావు,కె. దాలయ్య. కె.నారాయణరావు, పీ.చిన్నారావు, కే.మరళీకృష్ణ, పి.ఋషి, బి.ఆనందరావు, ఆర్.జ్యోతి, కే.సుధారాణి, సిహెచ్.భారతి, బీ. వైకుంఠ రావు, బి. నారాయణరావు, ఎం.మోహిని కుమారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
శ్రీకాకుళం
పేజి : 3
శుక్రవారం 10, జనవరి, 2025

క్రైస్తవుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -శ్రీకాకుళం టౌన్: క్రైస్తవుల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని డా గంజి ఆర్ ఎజ్రా,బింకం బర్నబాస్, పాస్టర్ కె వి సాల్మన్ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ను కోరారు. కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో శ్రీకాకుళం జిల్లా క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలుసుకొని క్రైస్తవులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లినట్లు వివరించారు. క్రైస్తవుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ వినతిపత్రం అందజేశామని చెప్పారు. క్రైస్తవులకు ప్రతీ మండలంలో స్మశానవాటిక నిర్మించాలని, ఎస్సీలు క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే బీసీ'సి' ధ్రువపత్రాన్ని మంజూరు చేయాలని తహశీల్దార్లకు అధికారాలు ఇవ్వాలని కోరినట్టు తెలిపారు. అదే విధంగా ఇటీవల రిమ్స్ ఆసుపత్రిలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన వారిపై దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని కలక్టర్ చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. 'హై' టీ క్రిస్మస్ నిర్వాహకులు జిల్లా మైనారిటీ అధికారి పై చర్యలు తీసుకోవాలని కోరారు కలెక్టర్ స్పందించి త్వరలోనే సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని చెప్పారని వివరించారు.

అనంతరం 2025 క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రిష్టియన్ జాయింట్ కన్వీనర్స్ రెవ ఓంపూరు రమేష్, రెవ రాడ విజయకుమార్,రెవ జి శామ్యూల్ ఆరుణు కిరణ్,పాస్టర్ రెవ జార్జి ముల్లర్. టీ పీటర్,రెవ ఎ.ఇమాన్యుయేల్,పాస్టర్ యన్ శ్రీనివాస నాయక్, పాస్టర్ ప్రవీణ్ జోయ్ పాస్టర్ సి హ్ మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలపై శ్రద్ధ కనబరచాలి

విశాలాంధ్ర-కవిటి: విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలపై శ్రద్ధ కనపరచాలని ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజు అన్నారు. ఈ మేరకు నర్తు పుట్టుగ గ్రామంలో జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భాగంగా ఎంపీపీ ఎస్ కవిటి పాఠశాల,అలాగే జడ్పీహెచ్ఎస్ హరిపురం పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులకు దాసరి రాజు, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ చేతుల మీదుగా నగదుతో పాటు ప్రశంస పత్రం షీల్డ్ అందజేశారు. ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ బొరివంక పాఠశాలకు చెందిన విద్యార్థులు గెలుపొందారు.

వీరికి కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్నబాబు, సర్పంచ్ ప్రతినిధి శ్రీకాంత్ పురియా చేతుల మీదుగా నగదు ప్రశంసా పత్రం షీల్డ్ అందజేశారు. మూడవ బహుమతి కవిటి ఒడియా పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. వీరికి బి గొనప పుట్టుగ సర్పంచ్ బద్రి ప్రకాష్, ట్రూ హాండ్స్ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణంరాజు చేతుల మీదుగా నగదు ప్రశంసా పత్రం షీల్డ్ అందజేశారు. ఈ క్విజ్ పోటీలకు ఎస్.కోదండరావు, ఎస్ఎస్‌వి యూత్, ఎన్ శివప్రసాద్, ఎస్ వాముననమూర్తి ఆర్థిక సహకారంతో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దట్టి అజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

'లయన్స్' ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని సుందరాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు, రమణ సాహు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ప్రతినిధులు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సోమన్న రెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి, సాయిరాం, ప్రతినిధులు, పూణ్ణ రంగనాథ్, పాఠశాల ఉపాధ్యాయులు, సంతోష్, తిరుమలరావు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా 'ప్రభుత్వ' పాఠశాలల్లో సంక్రాంతి సందడిలు

మండలంలోని ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, వి.యన్.పురం, ఎం.పి.యు.పి స్కూల్‌లో, కామేశ్వరీపేట, ఎం.ఎం.పి స్కూల్‌లో, సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యా శాఖాధికారి, ఉప్పాడ

శాంతారావు ఆధ్వర్యంలో వైభవంగా సంక్రాంతి సందడిలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల ఆవరణలో భోగి మంటలు వేశారు. అలాగే విద్యార్థులు హరిదాసు వేషధారణలతో పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నిధులు వెచ్చించాలి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ (పీఎం ఉషా) కింద ఎంపికైన యూనవర్సిటీలు, విద్యా సంస్థలు నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నిధులు వెచ్చిస్తే తదుపరి నిధులు మంజూరుకు అవకాశం ఉంటుందని కేంద్ర విద్యాశాఖ అదనపు కార్యదర్శి సునీల్ కుమార్ బర్నేవల్ అన్నారు. పీఎం ఉషా కింద ఎంపికైన వర్సిటీల వీసీలు, ఇతర అధికారులతో ఆయన గుర వారం వర్చువల్ విధానంలో నిర్వహించిన సమావేశంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని పాల్గొన్నారు. ఈ పథకంలో రెండో విడతలో ఎంపికైన బీఆర్ యూ నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేలా చర్యలు తీసుకుంటామని వీసీ తెలిపారు. ఈ పథకంలో విడుదలైన నిధులతో కొత్త భవనాల నిర్మాణాలు, భవన మరమ్మతులు, పరిశోధనా ప్రాజెక్ట రూపకల్పన, అధ్యాపకులకు శిక్షణా కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన తదితర విషయాలపై పూర్తి స్థాయిలో వివరిం చారన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్

పి.సుజాత, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్, పీఎం ఉషా వర్సిటీ సమన్వయకర్త డాక్టర్ టి.సంతోషి పావని తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు కేశవరావుపేట విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : జాతీయ సాఫ్ట్బాల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాండిచ్చేరిలో ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు జరగనున్న జాతీయ స్థాయి సౌతాన్ సాఫ్ట్బల్ టోర్నమెంటు పోటీలకు కేశవరావుపేట జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో గురుగుబెల్లి దుర్గా ప్రశాంతి, పొందూరు లావణ్య, బాలుర విభాగంలో పొందూరు హరికృ ష్ణ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులను జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కదిలిండి నరసింహరాజు, కార్యదర్శి చిగిలిపల్లి లక్ష్మీదేవి, కన్వీనర్ వెంకటరామరాజు, ఉపాధ్యక్షుడు మెట్ట తిరుపతిరావు, పాఠశాల హెచ్ఎం బీవీ సాయిరాం, పీడీ ఎంవీ రమణ తదితరులు అభినందించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు. దీనితో పాటు సాంప్రదాయిన నృత్య పోటీలు, కబడ్డీ, క్రికెట్, ఖోఖో, లెమన్ స్పూన్ క్రీడా పోటీలు నిర్వహించారు.

ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థినులకు ప్రిన్సిపాల్. లత బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రమైన కవిటి కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను, స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి అడ్మినిస్ట్రేటర్ రాణి,ప్రిన్సిపాల్ బిందు మాధవి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేశారు. అనంతరం సంక్రాంతి సంబరాలలో భాగంగా భోగి మంటలను వెలిగించారు. విద్యార్థులు వివిధ రకాల రంగోలితో, విద్యార్థులు గాలి పటాలతో హరిదాసులు గోదాదేవిల వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపల్ బిందు మాధవి మాట్లాడుతూ పురాతన సాంప్రదాయాలను కొనసాగించాలని, వాటిని అవలంబించినాడే ప్రతి ఒక్క విద్యార్థి సుభిక్షమైన జీవితాన్ని గడపగలరని అన్నారు. హరిదాసులు వేషధారణ,గోదాదేవి వేషధారణ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దఎర్ర గోవిందపుట్టుగలో... మండలంలోని పి వై జి పుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు దేవదాస్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేశాధారణలో ప్రదర్శించి, చిన్నారుల అట పాటలతో నృత్యాలు చేశారు. అనంతరం బోగి మంటలు మరియు సంక్రాంతి ముగ్గులతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ సిబ్బంది పద్మ, ఎస్ఎంసి చైర్మన్ చంప, కిరోమణి తదితరులు పాల్గొన్నారు.

ముత్యాల పేటలో... తెలుగులోగిళ్ళు లో సంక్రాంతి అందరూ బంధువులు కలిసి ఆత్మీయంగా జరుపుకునే పండుగని, ఈ సంక్రాంతి ఆనందంగా జరుపుకోవాలని పిల్లలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శాంతి అన్నారు. ఈ మేరకు గురువారం ముత్యాలపేట పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినిలు రంగవల్లికలతో సంక్రాంతికి స్వాగతం పలికారు. భోగిమంటలు ఏర్పాటు చేసి మన సాంప్రదాయం కోసం చక్కగా వివరించారు పిల్లలు కోలాటం ఆడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, కింజరాపు రామకృష్ణ, అప్పలరాజు, సింహాచలం, మొర్రి గోపి, కృష్ణ,నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

కవిటిలో... మండల కేంద్రమైన కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులు ధనుంజయ మజ్జి, కె చిట్టిబాబు, హెచ్ఎం బి. మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భోగి మంటలు, పతంగుల ఎగరవేత, విద్యార్థులచే రంగవల్లిక కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్.వి.ఆర్‌లో ఘనంగా 'సంక్రాంతి' సంబరాలు

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక ఎల్.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల సెక్రటరీ, లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి పండుగల సంస్కృతి, సాంప్రదాయాలను, హిందూ ధర్మ ఆచారాలను పాటించాలని, ఇవి విద్యార్థుల వ్యక్తిత్వాన్ని రూపుదిద్దటంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. అనంతరం కళాశాల విద్యార్థులు రంగోలి, కోలాటం నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆమె బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఎం.ప్రసాదరావు, అకడమిక్ డైరక్టర్, జి.వి.జగన్నాథ్, ఎన్ఎస్ఎస్, పిఓ, పి.మోహనరావు, డి.కోటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రవీంద్రభారతి పాఠశాలలో...

స్థానిక పెద్దపేట వీధిలో ఉన్న రవీంద్రభారతి పాఠశాలలో గురువారం అంగరంగ వైభవంగా సంక్రాంతి పండుగ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ధర్మాన వాసుదేవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉత్తరాంధ్ర జోనల్ ఇంఛార్జ్, ఎన్.వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలో ప్రవేశించటాన్ని మకర సంక్రమణం అంటారని, ఈ రోజు కోసమే భీష్ముడు ఎదురుచూసి, ఉత్తరాయణ పుణ్య ఘడియల్లో పరమపదించారని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సి.జి.ఎం, జి.ఆర్.వసంత, డీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వంశధార ప్రాజెక్టుకు రూ.1500 కోట్లు వెంటనే కేటాయించాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: వంశధార ప్రాజెక్టు ఆధునీకరణకు రాష్ట్ర ప్రభుత్వం 1500 కోట్లు వెంటనే కేటాయించాలని, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు, కార్యదర్శి వర్గ సభ్యులు కే. మోహన్ రావు డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో వారు మాట్లాడుతూ వంశధార ప్రాజక్ట్ శ్రీకాకుళం జిల్లా అభివృద్ధిలో గుండెకాయ వంటిది వంశధార ప్రాజెక్టు నిర్మించి 50 సంవత్సరాలు కావస్తుందని, ప్రాజెక్టు శిధిలావస్థకు చేరుకుందన్నారు. శిథిలం అయితే జిల్లాలో వ్యవసాయ రంగం మొత్తం కుప్పకూలిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజక్ట్ ఆధునీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిధులు కేటాయించడం లేదో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. వంశధార నది ఎడమ కాలువ ద్వారా లక్ష ఏబై వేల ఎకరాలు, కుడి కాలువ ద్వారా 80 వేల ఎకరాలు, హై లెవెల్ కెనాల్ ద్వారా 5 వేల ఎకరాలు, ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా 20వేల ఎకరాలుకు నీరు అందిస్తుందన్నారు వంశధార ప్రాజెక్టు నిర్వహణకు నిధులు లేక శిధిలావస్థలో ఉన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వంశధార ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిధులు కేటాయించడం లేదని వారు ప్రశ్నించారు. వంశధార ఆధునీకరణ కోసం కుడి కాలువ 104 కిలోమీటర్లు ఎడమ కాలువ 73 కిలోమీటర్లు

పొడవునా లై నింగ్ చేయడం కోసం 800 కోట్లు, 250 స్ట్రక్చర్స్ పునర్ నిర్మాణం కోసం 300 కోట్లు, షెట్టర్స్ కోసం 100 కోట్లు, పిల్ల కాలువలు మరమ్మత్తు కోసం 300 కోట్లు, నిధులు అవసరం అవుతాయని నిపుణులు చెబుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారన్నారు. పాలకులు నిర్లక్ష్యమే శ్రీకాకుళం జిల్లా వెనుకబాటుకు కారణం అని వారు విమర్శించారు. జిల్లా అభివృద్ధి చెందాలంటే వంశధార బ్యారేజీను ఆధునికరణ చేయాలని వారి డిమాండ్ చేశారు.

సంక్రాంతి పండగకు వెళ్లే పట్టణ ప్రజలు సమాచారం ఇవ్వండి

- ప్రచారం రథం ద్వారా పట్టణ ప్రజలను అప్రమత్తం చేస్తున్న రెండో పట్టణ పోలీసులు

విశాలాంధ్ర -శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాలు మేరకు శ్రీకాకుళం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ పి .ఈశ్వరరావు తన సిబ్బందితో రానున్న సంక్రాంతి పండగ నేపథ్యంలో సొంత ఊరుకి వెళ్లే పట్టణ ప్రజలను ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ప్రచార రథం ద్వారా గురువారం పట్టణంలో ప్రజలను అప్రమత్తం చేశారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాలకు వెళ్తే మీ వెంట విలువైన బంగారు ఆభరణాలు నగదు తీసుకు వెళ్లాని, లేకుంటే బ్యాంకు లాకర్లు లోనైనా భద్రపరచుకోవాలన్నారు. మీ ఇంటికి తాళాలు వేసేటప్పుడు పక్కన ఉన్నవారికి సమాచారం ఇచ్చి పర్యవేక్షించమని తెలియజేయాలన్నారు. అంతేకాకుండా దగ్గరలో ఉన్న సచివాలయం పోలీసులకు కూడా వివరాలు తెలియజేయాలన్నారు. ఎక్కువ రోజులు ఇంటిని విడిచి ఉండినట్లయితే మీ యొక్క సమాచారాన్ని పోలీస్ స్టేషన్‌లో తెలియచేస్తే లాక్ హౌస్ మానిటరింగ్ సిస్టం ద్వారా మీ ఇంటిని భద్రత కల్పిస్తామన్నారు. ప్రతీ ఒక్కరు మీ ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అపార్ట్మెంట్లో ఉన్న ప్రజలు తప్పనిసరిగా వాచ్మెన్ ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మీ ఏరియాలలో అపరిచిత వ్యక్తులు సంచరించినచో, మరియు వారిపై అనుమానం కలిగిన వెంటనే 100కు గాని, మరియు 112 ద్వారా పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

90 మద్యం సీసాలు స్వాధీనం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలంలోని భగీరథపురం గ్రామానికి చెందిన బగ్గు ఈశ్వరరావు అనే వ్యక్తిని గురువారం 90 మద్యం బాటిల్స్తో కొం గరాం గ్రామం వద్ద ఎచ్చెర్ల పోలీసులు పట్టుకున్నారు. సుమారు రూ.9 వేలు విలువ చేసే మద్యం బాటిల్స్ను స్వాధీనం చేసుకుని ఈశ్వరరావును అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ వి.సందీప్కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.